# సెంచరీ

**అడల్ట్స్ ఓన్లీ కథ!**

**A**

నాకు చాలా టెన్షన్‌గా వుంది.

బావికి ఒక అంచున నిల  డి ఇంకో అంచుకి కాలేస్తున్నట్లుగా భ  యంగా వుంది. నా నుదురంతా స్వే  ం అలుము కుంది. స్వల్పంగా నా శరీ  కంపిస్తోంది. చీరకొంగు నలుపుతూ కూర్చున్నాను.

ఒకటి..రెండు..మూడు..

క్షణాలు గడుస్తున్నాయి.

ఉద్విగ్నతతో నా గుండె ఆ  పోతుందేమోననిపిస్తోంది.

చుట్టూ జనం..హోరు, చప్పట్లు,  లలు, కేకలు..అందరి మొహాల్లో సంతోషాన్ని మించిన ఇంకేదో  వం...దాన్ని పట్టుకోగలిగితే తెలుస్తుంది, వాళ్ళకి ధీరజ్ అంటే ఎంత  ష్టమో!

దూరంగా పెవిలియన్‌లో ధీరజ్ బ  ్ పట్టుకుని రెడీగా వున్నాడు. బౌలింగ్ వేస్తున్న వ్యక్తి ప్రతి కదలికకీ ధీ  శరీరంలోని ప్రతి అణువూ ప్రతిస్పందిస్తోంది.

అతను బంతి వేసాడు.

నేను గట్టిగా కళ్ళు మూసుకున్నాను.  ది సిక్సర్ అయితే బావుండ్ను..అప్పటికి ధీరజ్ తొంభై ప  రులు పూర్తి చేసాడు. ఇంకో పది..దానితో అతని సెంచరీ పూర్తి అవ  ుంది.

మేన్ ఆఫ్ ది మేచ్ అవుతాడు!

మరి నేనూ..

నా గుప్పెళ్ళు బిగుసుకున్నాయి. అత  చేసే ఈ ఆఖరి పది పరుగులూ నా జీవితానికెంత ముఖ్యమో వీ  తెలియాలంటే..ఏడు నెలల క్రితం జరిగిన అనూహ్యమైన గతంలో  మిమ్మల్ని తీసుకెళ్ళాలి.

★ ★ ★

''అందర్ నై జా సక్తే..సాబ్ నయ్యే  గూర్ఖా నిర్దయగా నన్ను అడ్డుకున్నాడు.

ఆ పెద్ద గేటుని చూడగానే నాకు  ం అయింది. అందులోకి నాలాంటి అమ్మాయికి ప్రవేశం  డదని.

గూర్ఖాకి నా చేతిలో వున్న టికెట్  కేని చూపిస్తూ మా అనాథాశ్రమం గురించి చెప్పడానికి  ్రై చేసాను.

**బలభద్రపాత్రుని రమణి**

అతను తల అడ్డంగా వూపుతూనే  ట్టి వుంటాడు.


అది తప్ప మరోటి చెయ్యడం లేదు.

''ఒక్కసారి లోపలికి వెళ్ళనియ్యి.  నా అభ్యర్థనకి విసుగ్గా ''బోలేతో సున్తే నైక్యా..'' అ  యా నా భుజం మీద చెయ్యి వేసి తోసెయ్యబోయాడు.

నా శరీరాన్ని కానీ మనసుని కానీ  రైనా బాధిస్తే నేను ఊర్కోను. చుట్టూ వున్న మనుషుల నుండి మమ్మల్ని మే  ం రక్షించుకోవడం అనే సెల్ఫ్ డిఫెన్స్ మాకు చిన్నప్పటి నుండే అలవడింద  ందుకంటే మేము అనాథలం. ఆదుకునే నాథుళ్ళెవరూ వుండరు!

నేను లాగి కొట్టిన చెంప దెబ్బకి  ని కళ్ళు బైర్లు కమ్మాయి.

''తూ....  త్తమేజ్..'' ఇంకా ఏవేం తిట్టబోయేవాడో కానీ..దూరం నుండి క్లాప్స్ వినిపించి



ఇద్దరం అటు తిరిగి చూసాం.

''సాబ్..ఏ లడ్‌కీ..మేరేకో..'' అని చెప్పబోతున్న గూర్ఖాని ఆపి తనతో రమ్మన్నాడు నన్ను ఆ వ్యక్తి.

నేను గూర్ఖా వైపు విజయగర్వంతో చూసి లోపలికి నడిచాను.

★ ★ ★

నా జీవితంలో తొలి అద్భుతం ఆ విధంగా జరిగింది. ఆ ఇంట్లోకి అతని వెంట అడుగుపెట్టాకా తెలిసింది. అది ఎవరి ఇల్లో..ఎక్కడ చూసినా ధీరజ్ బ్యాట్ పట్టుకున్న ఫొటోలే. ఇండియాకి నెంబర్ వన్ క్రికెటర్ ధీరజ్ ఇల్లు అది. ఇతను.. నా కళ్ళ ముందు నిలబడ్డ ఈ వ్యక్తి..కోట్లాది ప్రజలు ఒక్క ఆటోగ్రాఫ్ కోసం పడిచచ్చే ధీరజ్!

నేను ఫ్రీజ్...

ఒక ఏక్సిడెంట్!

నా జీవితంలో ఏక్సిడెంట్లు తప్ప ఇప్ప టివరకూ అద్భుతాలేం జరగలేదు. పన్నెం డేళ్ళప్పుడు కారు కిందపడి మేజర్ ఏక్సి డెంట్ జరిగింది. పోతాననుకుని ధర్మాస్ప త్రిలో పారేస్తే..మొండిగా బతికాననట!

ఆ తర్వాత ఇదే ఇంకో ఏక్సిడెంట్. అనుకోకుండా జరిగింది. ధీరజ్ పరి చయం. అతను ఒక మామూలు వ్యక్తిలా నవ్వుతూ నవ్విస్తూ కబుర్లు చెప్పడం, త స్వహస్తాలతో నాకు కూల్ డ్రింక్ ఇవ్వడం ఇవన్నీ నాకు కలలా వున్నాయి. అసలు రే మా మాధవీ, ప్రమీలా, రేణుకలకి చెప్తే , ఝ్మతారా? జయ అయితే టీవీలో క్రికెట్ మేచ్ వస్తుంటే ధీరజ్ కనిపించినప్ప ల్లా ముద్దులు పెడ్తుంది. నేను కూడా ఒకసారి... అది తలుచుకోగానే నా బుగ్గల్లో గ్గులు ముంచుకొచ్చాయి.

''బ్యూటిఫుల్!'' ధీరజ్ మంద్రంగా ప్ప మాటకి ఈ లోకంలోకి వచ్చి ఆశ్చ ర్యంగా చూసాను.

''చాలామంది అమ్మాయిల్ని చూసా, కానీ ఇంత అందంగా సిగ్గుపడే అమ్మాయిని మాత్రం ఇప్పుడే చూసాను' తాదాత్మ్యంగా నా కళ్ళల్లోకి చూస్తూ అన్న మాటకి సిగ్గుపడి కళ్ళు వాల్చేసుకున ు.

మా అనాథాశ్రమం పిల్లలు అదృష్టవం లు. ధీరజ్ మొత్తం చారిటీ షో తనే స్పాన్సర్ చేస్తానన్నాడు.

పాతిక వేలకి చెక్ రాసిచ్చాడు. నేను ప్ర పంచంలో అందరికన్నా అదృష్టవంతు రాల్ని. ఒక్క రోజులో మా ఆశ్రమంలో హోదా మారిపోయింది!

ధీరజ్ షోకొచ్చాడు.

డాన్స్ బాలేలో నా శరీరాన్ని మించి వ ు నృత్యం చేసింది.

అతని మీద పడిపోతున్న జనసందోహ ు తప్పించుకుంటూ గ్రీన్ రూంలోకొచ్చాడు.

మమ్మల్ని ఇద్దర్నీ కలవనియ్యకుండా ధ్యలో వున్న జనం మీద విపరీతమైన కోపం కలి ది నాకు. అతను చెయ్యి జాపాడు. దాన్ని అం కోవా లని నేను ముందుకి వెళ్ళాను. అయినా అ లేదు!

ఎవరో నన్ను బలంగా తోసారు. వెనక్కి పడ్డాను.

ధీరజ్ వెళ్ళిపోతూ నన్ను ఒక చూపు సాడు. ఆ చూపునకు అర్ధం వివరిస్తే... మేఘసందేశ వెలవెలబో తుంది!

★ ★ ★

అలా మొదలయిన మా పరిచయం, ుంగా షోడశ కళలు సంతరించుకుంది.


అతను మొదటిసారి నన్ను తాకినప్పు ''ఇలాంటివి నాకిష్టం లేదు!'' అన్నాను.

''నాకిష్టం! నిన్ను పెళ్ళి చేసుకుంటాన అన్నాడు.

నేను రెక్కలొచ్చి స్వర్గానికి ఎగిరిపోతు భావన కలిగింది. అపనమ్మకంగా చూసాను.

''ఐ మీన్ ఇట్!'' నా మొహాన్ని తన చే ల్లోకి తీసు కుంటూ అన్నాడు.

నేను కాదనలేకపోయాను. కాసేపటికి న్నాను. పెళ్ళయ్యే వరకూ నేను పవిత్రంగా చూసుకునే శీలా, అలాగే కాపాడమ న్నాను.




ధీరజ్ చిన్నగా నవ్వి ''నా మీద నమ్మకం లేదా?'' అన్నాడు.

అతన్ని నమ్మకపోతే అసలు నమ్మకం అనేదాని మీదే నమ్మకం కోల్పోయే పరి స్థితి! నాకీ లోకంలో ఎవరున్నారు? ధీరజ్ తప్ప!

''సెంటిమెంట్'' అతని చేతుల్ని తప్పిస్తూ అన్నాను.

ధీరజ్ సీరియస్‌గా చూసాడు.

కోపం వచ్చిందేమో అని నాకు భయం వేసింది. సడెన్‌గా నన్ను దగ్గరగా తీసుకుని ''ఐ లైక్ ఇట్! ఇలాంటి అనాఘ్రాత పుష్పం కోసమే నేను ఇన్నాళ్ళూ ఎదురు చూసింది. ఐ లవ్ యూ'' అన్నాడు.

నాకు ఆపుకోలేనంత ఏడుపొచ్చింది.

నా ఆనందం పంచుకోడానికి ఎవరూ లేనందుకు!

వెక్కి వెక్కి ఏడుస్తున్న నన్ను దగ్గరకి తీసుకుని ''సెప్టెంబర్ పదహారో తారీ కున ఫైనల్స్. ఆరోజు నేను సెంచరీ కొట్టాలని దేవుడ్ని ప్రార్థించు'' అన్నాడు.

నేను అతని కళ్ళల్లోకి చూసాను.

''సెంచరీ కొట్టాకే పెళ్ళి చేసుకుంటాను. లేదా ఇంకో మేచ్ వరకూ ఆగుదాం..అది నా సెంటిమెంట్!'' అన్నాడు.

''సెంచరీ కొడ్తారు..'' నమ్మకంగా అన్నాను.

అతను నన్ని ''అయితే పదిహేడున మన శోభనం..సారీ పెళ్ళి! రాత్రి కేమో..'' అని చిలిపిగా నవ్వాడు.

అప్పటికే ఎరుపెక్కిన నా చెక్కిళ్ళు చూసి గోధూళి పూసుకున్న సూర్యుడు కూడా తలవంచుకు న్నాడు.

## బాలీవుడ్‌కి బ్రూక్ షీల్డ్స్

**తమ అందచందాలతో ప్రపంచ కిరీటాల్ని గెలుచుకున్న మోడల్స్ సినీరంగంలోకి ప్రవేశించి సంచలనం సృష్టిస్తున్నారు. ఇదే క్రమంలో విశ్వవిఖ్యాత మోడల్, హాలీవుడ్ నటి 37 ఏళ్ళ బ్రూక్‌షీల్డ్స్ బాలీవుడ్‌లోకి ప్రవేశించనుంది. నటుడు జాకీష్రాఫ్ నిర్మిస్తున్న 'బూమ్' చిత్రంలో ఆమె నటించనుంది. కైజద్ గుస్తాద్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి బ్రూక్ షీల్డ్స్ ఇమేజ్ గొప్ప అసెట్ అవుతుందంటున్నారు.**



సెప్టెంబర్ పదహారు కోసం ఆ క్షణం నుండి ఇదే వుద్విగ్నతతో ఎదురు చూస్తున్నాను!

నేను ఇన్నాళ్ళుగా వేచిన ఘడియ ఇదే.

ధీరజ్ బ్యాట్ మళ్ళీ గాల్లోకి లేచింది. టూ రన్స్..మొత్తం తొంభై ఎనిమిది పరుగులు పూర్తయ్యాయి. ఇంకో రెండు..దేవుడా.. దేవుడా..దేవుడా....

కళ్ళు గట్టిగా మూసుకుని కూర్చు న్నాను.

చుట్టూ మన దేశ పతాకాలు ఎగ రేస్తూ కుర్రకారు ఆవేశంతో కేకలు పెడ్తున్నారు.

వాళ్ళకి కావల్సింది గేమ్‌లో గెలుపు!
నాకు కావాల్సింది జీవితంలో గెలుపు!
మళ్ళీ బ్యాట్ పైకి లేచింది.. ఒక రన్ చేసాడు.
తొంభై తొమ్మిది!
''వుయ్ వాంట్ సెంచరీ!'' గేలరీ దద్దరిల్లిపోతోంది.
ధీరజ్ చిక్‌లెట్ నవ్వుల్తో జనంకేసి చూసి బ్యాట్ ఊపాడు. అతని కళ్ళు నాకోసం తప్పక గాలిస్తుంటాయి. గబగబా చెయి వూపాను.
''ధీరజ్.. ధీరజ్.. సెంచరీ పూర్తి చెయ్యి'' అని గట్టిగా అరిచాను!
నా గొంతు నాకే వినిపించనంత గొడవగా వుంది.
ధీరజ్ రెడీగా వున్నాడు. బంతి అతనికేసి వచ్చింది.
నా చెయ్యి అప్రయత్నంగా గుండెల మీద వేసుకున్నాను.
గెలుపు ఓటములు నిర్ణయించే ఆ పైవాడు ఎంత నిర్దయుడో కానీ.. ధీరజ్ రన్ అవుట్ అయ్యాడు!

★ ★ ★

''సెంచరీ పూర్తయితే పెళ్ళి చేసుకుంటాను''
''అయితే పదిహేడో తేదీన మన శోభనం.''
నాకు ధీరజ్ మాటలు గుర్తొస్తున్నాయి. కళ్ళనిండా నీళ్ళు నిండాయి.
నా దురదృష్ట జాతకం అతన్ని కూడా వెంటాడిస్తోందా అనిపించింది.
కళ్ళు తుడుచుకుని గేటు తెరుచుకుని లోపలికి అడుగు పెట్టాను.
ఫెళ్ళున నవ్వులూ, మ్యూజిక్ లోపలి నుంచి గోలగా వినిపిస్తున్నాయి.
వాచ్‌మెన్ నన్ను చూసి ''సాబ్ పార్టీ మే హై'' అన్నాడు.
నేను తల వూపి నడిచాను.
హాల్లో చాలామంది ఆడామగా నవ్వుతూ కబుర్లు చెప్పుకుంటూ వుల్లాసంగా వున్నారు. అందరి చేతుల్లో డ్రింక్స్ వున్నాయి.
నేను వాకిట్లోనే సందేహంగా నిలబడ్డాను.
హాలు మధ్యలో గుండ్రటి బల్ల మీద కేండిల్స్ పెట్టిన కేకు వుంది. వంగి కేండిల్స్ ఊదబోయిన ధీరజ్ సడెన్‌గా నన్ను చూసాడు.
అతని కళ్ళు మెరిసాయి. కళ్ళతోనే పిలిచాడు.
నేను ఒక్కొక్క అడుగే వేస్తూ ముందుకి నడుస్తుంటే-
''హేపీ బర్త్‌డే టూ యూ.. ధీరజ్!
మెనీ గ్రీటింగ్స్ టు యూ..''
అని క్లాప్స్‌తో చుట్టూ వున్న జనం పాడుతున్నారు.
ధీరజ్ కేక్ కట్ చేసాడు.
ఒక్కొక్కరికే నోట్లో పెడ్తూ నావైపు చూసాడు.
అతను సెంచరీ పూర్తి చెయ్యలేకపోవడానికి పరోక్షంగా నా దురదృష్టపాదమే కారణమేమో అన్న గిల్టీ ఫీలింగ్ నన్ను వెనక్కి వెనక్కి నడిచేలా చేసింది.
ఉబికి వస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ పక్క గదిలోకి పరుగు తీయబోయాను.
నా భుజం మీద అతని చెయ్యి పడింది. ఆగి చూస్తే... నవ్వుతూ నా నోట్లో కేక్ పీస్ పెట్టాడు. కన్నీళ్ళతో అతని వైపు చూస్తుంటే-
''నా బర్త్ డే గిఫ్ట్ ఏమిస్తావు?'' నాకు మాత్రమే వినబడేటట్లు అడిగాడు.
ఏమీ లేని నా దరిద్రంపై నాకు అసహ్యం కలిగింది. ''నా దగ్గర ఏవుంది ఇవ్వడానికి?'' బాధగా అన్నాను.
''నువ్వే.. నువ్వే కావాలి. ఇష్టమైతే పక్క గదిలో వెయిట్ చెయ్యి'' గుసగుసగా నా చెవిలో అని దూరంగా నడిచాడు.
'సెప్టెంబర్ పదిహేడు' ఈరోజు!
అన్నీ సవ్యంగా జరిగితే మా పెళ్ళి జరిగి వుండేది.!

★ ★ ★


నేను అతని కోసం ఒంటరిగా ఎదురుచూస్తూ ఆ గదిలో కూర్చుని వున్నాను.
చాలా పొద్దుపోయింది. ఉండుండీ వూగుతున్న ఇన్‌డోర్ ప్లాంట్ ఒకటే నాకు తోడుగా వుంది.
ఇంతలో పెద్దగా గాలి వీచింది. టేబుల్ మీదున్న పుస్తకం రెపరెపలాడ్తున్న ధ్వనికి అటు చూసాను.
అది డైరీలా వుంది. పెన్ కూడా అందులోనే పెట్టి వుంది.
దగ్గరగా వెళ్ళి ముయ్యబోయి... నా పేరు కనిపించి ఆగిపోయాను. నా పేరు 'స్వచ్ఛిత'!
మనకి ఇతరుల డైరీ చదవడం ప్రమోదం.. వారికి ప్రమాదం!

★ ★ ★

ధీరజ్ గదిలోకి వస్తూనే ''సారీ డియర్.. చాలా లేట్ అయింది'' అంటూ నన్ను దగ్గరకి తీసుకున్నాడు.
నేను అతని కౌగిలిలో ఒక్క క్షణం కదలకుండా వుండి నెమ్మదిగా అన్నాను. ''ముందు ఈ కూల్ డ్రింక్ తాగండి. ఇదే నేను ఇవ్వగలిగిన గిఫ్ట్!''
అతను పెద్దగా నవ్వి ''అంతకన్నా మత్తయినది నీ దగ్గరుంది..'' అని ముందుకి ఒంగబోయాడు.
మా ఇద్దరి పెదవులకీ మధ్యన అడ్డుగా బాటిల్ పెట్టాను. చిన్నగా నా పెదవులు విచ్చుకున్నాయి.
''ప్లీజ్... నాకోసం'' అన్నాను.
అతని పెదవులు బాటిల్‌ని అందుకున్నాయి.

★ ★ ★

డైరీలో వందో పేజీ నిశ్శబ్దంగా ప్రత్యక్షసాక్షిగా మారి ఇదంతా చూసింది.
''ఈరోజు మేచ్‌లో నేను సెంచరీ కొట్టను. పూర్తవనివ్వను! కానీ రేపు రాత్రి స్వచ్ఛితతో నా అనుభవంతో సెంచరీ పూర్తవుతుంది. ఈ నా ఇరవై ఆరో పుట్టిన రోజు రాత్రికి నూరుగురు అమ్మాయిలు పూర్తవుతారు. థాంక్స్.. టు క్రికెట్ లవర్స్. థాంక్స్ టు ఇన్నోసెన్స్ ఇన్ విమెన్! జై హింద్''
ఆ వాక్యాలు నేను అతని డయిరీలో చదవకపోయుంటే, ఇప్పుడు ధీరజ్ ఇలా నేల మీద పడి విషప్రభావం వలన గిలగిల లాడేవాడు కాదు!
''స్వ...చ్ఛి.. తా.. నన్ను.. రక్షిం..''
అతని మాటలు నాకే కాదు ఈ లోకానికే వినిపించకుండా తలుపు లాక్ చేసి బయటకి నడిచాను.




నిన్న అతని సెంచరీ పూర్తవ్వాలని దేవుణ్ణి ప్రార్థించాను.
ఈరోజు అతని సెంచరీ పూర్తవకూడదనే అతణ్ణి దేవుడి దగ్గరకి పంపిస్తున్నాను. ఆ దేవదేవుడు నాకే శిక్ష విధించినా ఫరవాలేదు. ఇంకో అమాయకురాలు ఈ కామాంధుడి బారిన పడకుండా కాపాడగలిగాను. అంతే చాలు!
జీవితం అనే మేచ్‌లో నేనే గెలిచాను!
ఉరితాడు.. నాకు విరిమాల! ☆